క్లుప్తంగా

ఘనంగా మల్లికార్జున స్వామి ఉత్సవాలు



ఊటుపల్లిలో స్వామి వారిని ఊరేగిస్తున్న గ్రామస్తులు

దోమ: మండల పరిధిలోని ఊటుపల్లి గ్రామంలో మల్లికార్జున స్వామి ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. బుధవారం మహాశివరాత్రిని పురస్కరించుకొని గ్రామస్తులు స్వామి వారిని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిళ్ల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ సాయం అందజేత



సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాన్ని అందజేస్తున్న మోత్యానాయక్

బొంరాస్‌పేట: మండల పరిధిలోని బాపల్లి తండాలో సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన ఆర్థిక సాయాన్ని బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు. మాజీ సర్పంచు మోత్యానాయక్ చేతుల మీదుగా రూ.1.50లక్షల చెక్కును లబ్ధిదారుడు సేవ్యానాయక్‌కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేందర్‌సింగ్, సంతోష్‌నాయక్, హన్మంతునాయక్, విజయ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సాయిరెడ్డిగూడలో మల్లన్న కల్యాణం

షాబాద్: మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామమైన సాయిరెడ్డిగూడలో గురువారం మల్లన్న కేతమ్మల కల్యాణానికి సర్వం సిద్ధం చేసినట్లు దేవాలయ నిర్వాహకులు పొన్న సుధాకర్ రెడ్డి, దోసూరు గోపాల్ బుధవారం ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 12 గంటలకు బోనాల ఊరేగింపు, మధ్యాహ్నం మల్లన్న, కేతమ్మల కల్యాణం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం ఎడ్లబండ్ల ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ కాంతారెడ్డి బందోబస్తును ఏర్పాటు చేశారని తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ రాంచందర్

షాద్‌నగర్: మహాశివరాత్రిని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని రామేశ్వరంలో ఉన్న శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం షాద్‌నగర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ఎమ్మె సంతోశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ రాంచందర్ ప్రారంభించారు. సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు దర్గా వెంకటేశ్, ఆవ జగన్, మహిపాల్‌రెడ్డి, నాని, రోహన్, సూర్య, కార్తీక్, శ్రీచరణ్ తదితరులు పాల్గొన్నారు.

పండ్ల ధరలకు రెక్కలు

చేవెళ్ల: మహా శివరాత్రి సందర్భంగా పండ్ల ధరలకు రెక్కలు వచ్చాయి. మండల కేంద్రంలో రెండురోజుల క్రితం వరకు తక్కువగా ఉన్న ధరలు ఒక్కసారిగా పెరిగిపోవటంతో సామాన్య ప్రజలు ఇబ్బంది పడ్డారు. ప్రజలు ఉపవాస దీక్షలను విడిచేందుకు పండ్లు కొనుగోలు చేస్తుంటారు. దీంతో పండ్ల వ్యాపారం జోరుగా సాగింది. వ్యాపారులు సైతం తమకు పండుగ సీజన్ కావటంతో మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని దీంతో ఇక్కడ అవే ధరలు అమ్ముతున్నామని అంటున్నారు.

దేవాలయానికి సౌండ్ సిస్టం అందజేత

షాద్‌నగర్: పట్టణంలోని సాయిబాబా కాలనీలో ఉన్న శివమారుతీ దేవాలయానికి కాలనీకి చెందిన శివకుమార్ సౌండ్ సిస్టంను అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు శివకుమార్‌ను అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, సెక్రటరీ రామకృష్ణ యాదవ్, కోశాధికారి వెంకటయ్య, గౌరవాధ్యక్షుడు క్రాంతి కుమార్, ఉపాధ్యక్షుడు మాధవరెడ్డి, సమన్వయకర్త వెంకన్నబాబు, సలహాదారుడు న్యాయవాది చంద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు కొందరికేనా?

- మండలానికి ఒక గ్రామ పంచాయతీలోనే ప్రారంభం
- పూర్తిస్థాయి అమలుకు శ్రీకారం ఎప్పుడో
- తప్పని అర్హులకు ఎదురుచూపులు



ఎన్కెపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి (ఫైల్)

పరిగి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో ఎప్పుడు అమలు చేస్తారని వెయ్యి కళ్లతో గ్రామాల్లోని ప్రజలు ఎదురుచూస్తున్నారు. రోజూ రేపు..రేపు అంటూ ప్రకటనలు రావడంతో అర్హులైన వారు, నిరుపేదలు ఆతృతగా ప్రభుత్వం ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. గత నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేసినప్పటికీ ఎంపిక చేసిన గ్రామాల్లో మాత్రమే లాంఛనంగా ప్రారంభించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు పంపిణీలను ప్రభుత్వం ప్రారంభించింది. మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి నాలుగు సంక్షేమాలను ఆ గ్రామాల్లో అమలు చేస్తున్నారు. గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను అధికారులు ప్రకటించారు. అర్హులై ఉండి జాబితాలో పేర్లు రాని వారు ఉంటే మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు సూచించడంతో ప్రజల నుంచి దరఖాస్తులను మళ్లీ స్వీకరించారు. మండలానికి ఒక గ్రామ పంచాయతీని ఎంపిక చేసి ఆ గ్రామ ప్రజలకు మాత్రమే సంక్షేమాలను అమలు చేయడంతో మిగత గ్రామాలకు ఎప్పుడు శ్రీకారం చుడతారని లబ్ధిదారులు పడిగాపులు కాస్తున్నారు. రైతు భరోసా మాత్రమే అన్ని గ్రామాల్లోని కొంత మంది రైతులకే డబ్బులు పడ్డాయని రైతులు వాపోతున్నారు.

జిల్లాలో 20 గ్రామాల్లోనే పథకాలు

జిల్లాలో 20 మండలాలు ఉండగా మండలానికి ఒక గ్రామ పంచాయతీ ఎంపిక చేసి జిల్లా వ్యాప్తంగా 20 గ్రామ పంచాయతీలో నాలుగు సంక్షేమ పథకాల కోసం అర్హులను ఎంపిక చేసి మంజూరు పత్రాలను అధికారులు అందజేశారు. ఈ నెల 21న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించడంతో ఆయ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులు ఎంపిక చేసిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని ప్రారంభించారు. పరిగి నియోజకర్గంలో ఐదు మండలాలు ఉండగా సుల్తాన్‌పూర్, దోమ మండలంలో శివారెడ్డిపల్లి, కుల్కచర్ల మండలంలో అనంతసాగర్, చౌడాపూర్ మండలంలో మక్తవెంకటపూర్, పూడూర్ మండలంలో ఎన్కెపల్లి గ్రామాలను ఎంపిక చేసి పథకాలను అమలు చేస్తున్నారు.

ప్రజల్లో నిరాశ

రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలను ఏకకాలంలో అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో ప్రజలు, సంక్షేమ పథకాల కోసం ఎంపికైన అర్హులు ఎంతో సంతోషించారు. గత నెల 26న సీఎం ప్రకటించి నెల రోజులు గడుస్తున్నా గ్రామ స్థాయిలోని ప్రజలకు నాలుగు సంక్షేమాలు అందకపోవడంతో అర్హులైన లబ్ధిదారులు ఆందోళనలో పడ్డారు. మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అదే గ్రామంలో నాలుగు సంక్షేమాలకు ఎంపికై లబ్ధిదారులందరికీ సంక్షేమాలను ప్రభుత్వం అందజేయడం పట్ల ప్రజల్లో తీవ్ర నిరాశ ఎదురవుతుంది. గత ప్రభుత్వం కూడా ఇలాగే దళితబంధు, బీసీ బంధు అమలు చేసింది. చివరికి కొంత మందికే మంజూరు చేసి చేతులెత్తేసింది. సంక్షేమ పథకాల అమలుపైన స్పష్టమైన హామీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించకపోవడంతో మండలానికి ఒక గ్రామంలోనే అమలు చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మండలానికి ఒక గ్రామంలోనే సంక్షేమాలు అమలు చేయడం పట్ల ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. కనీసం సగం గ్రామాలైన ఎంపిక చేసి సంక్షేమాలను అమలు చేస్తే కొంత మందికైనా లబ్ధి చేకూరేదని లబ్ధిదారులు వాపోతున్నారు. ఒకే గ్రామానికి అందించడంతో సంక్షేమ పథకాలను నీరుగార్చే ప్రయత్నంలో భాగమని ప్రతిపక్షాలు మండి పడుతున్నాయి. ఏది ఏమైన ప్రభుత్వం ప్రకటించిన నాలుగు సంక్షేమ పథకాల కోసం అర్హులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు.



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న సంఘాల నాయకులు

అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడికి సన్మానం

బొంరాస్‌పేట: అంబేడ్కర్ యువజన సంఘం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా రేగడిమైలారానికి చెందిన చెవిటి శ్రీనివాస్ ఎన్నికైన సందర్భంగా కొడంగల్ పట్టణానికి చెందిన రమేష్‌బాబు ఆధ్వర్యంలో సన్మానించారు. బుధవారం రేగడిమైలారంలో అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, అంబేడ్కర్ సంఘాల నాయకులు సన్మానం చేశారు. తాలూకాలోని అంబేడ్కర్ సంఘాలకు నాయకత్వం వహిస్తూ ఎల్లవేళలా మద్దతునిస్తానని శ్రీనివాస్ తెలిపారు. త్వరలో సంఘాలకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, మండల కోకన్వీనర్ గోవర్ధన్, గ్రామాధ్యక్షుడు ప్రశాంత్, అంబేడ్కర్ సంఘం నాయకులు రఘుపతి, మొగులప్ప, ప్రభు, రాములు, శ్రీధర్, అబ్దులప్ప, వెంకటేశ్, మల్కప్ప తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి



తిరుపతిరెడ్డితో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు

కొడంగల్: కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని నియోజకవర్గ ఇన్‌చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కార్యకర్తలు బుధవారం కొడంగల్‌లో తిరుపతి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మహాశివ రాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు రూ.6వేల కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. డాబీఆర్ అంబేడ్కర్ చౌరస్తాను విస్తరిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో రోడ్ల విస్తరణకు ప్రభుత్వం రూ.344 కోట్లు మంజూరు చేసిందన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి తాను అందుబాటులో ఉంటానన్నారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ అంబయ్య గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు ప్రశాంత్, నాయకులు కృష్ణంరాజు, దాము, నయీం, సోమశేఖర్, నర్సిములుగౌడ్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి

కొట్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నారాయణరెడ్డి



తాండూరు రూరల్: సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న నారాయణరెడ్డి తదితరులు

తాండూరు రూరల్: పెద్దేముల్ మండలంలోని అన్ని గ్రామాలు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి కృషితో అభివృద్ధి చేస్తామని కొట్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పెద్దేముల్ మండలం ఖానాపూర్ గ్రామంలో ఎన్ఆర్‌ఈజీఎస్ కింద రూ.4 లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ..ఖానాపూర్ గ్రామాన్ని విడతల వారీగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహిపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కొహిర్ రవి, విద్యాసాగర్, లక్ష్మారెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

యాలాల: మండలంలోని గోరేపల్లి గ్రామంలో ఎంపీ నిధులతో బుధవారం మండల అధ్యక్షుడు శివకుమార్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి బాటలు వేసేలా ఎంపీ కొండా నిధులు విడుదల చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు రామ్య నాయక్, రమేష్, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి అడవిల మైసమ్మ జాతర

కొడంగల్: మండల పరిధిలోని మైసమ్మ తండాలో వెలసిన అడవిల మైసమ్మ తల్లి జాతర ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం అవుతాయని నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు అమ్మవారి సుప్రభాత సేవ, 8 గంటలకు జల్దీ ఉత్సవం, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం, మధ్యాహ్నం 2 గంటలకు బోనాలు, సాయంత్రం 4 గంటలకు పల్లకీ సేవ, సాయంత్రం 6 గంటల నుంచి తెల్లవారు జాము వరకు అడుగుల భజన ఉంటుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.

నిస్వార్థ ప్రజా నాయకుడు ‘కొండా’

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేశ్ కుమార్



పరిగిలో ఎంపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ నాయకులు

తాండూరు టౌన్: చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిస్వార్థ ప్రజా నాయకుడని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేశ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కొండా జన్మదినాన్ని పురస్కరించుకుని తాండూరు పట్టణంలోని మాతా శిశు ఆస్పత్రి ఆవరణలో రోగులకు, వారి బంధువులకు అల్పాహార వితరణ చేశారు. అనంతరం స్థానిక గంజ్ అసోసియేషన్ హాల్లో కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ద్వారా ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మల్లేశం, శాంత్‌కుమార్, శివకుమార్, శ్రీలత, చంద్రశేఖర్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

పరిగి: పట్టణ కేంద్రంలోని కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో కొండావిశ్వేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పదోతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలకృష్ణారెడ్డి, నర్సింహులు, రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

యాలాల: యాలాల మండల కేంద్రంలో విద్యార్థులకు ప్రోత్సాహక చెక్కులను పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో జేకేఎంఆర్ ఫౌండేషన్ ద్వారా గతేడాది పదోతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ..ప్రతి ఏడాది కొండా పుట్టిన రోజు సందర్భంగా పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించడం అభినందనీయమన్నారు.

దోమ: ప్రతీ పేద విద్యార్థులను ఆదుకుంటామని బీజేపీ మండల అధ్యక్షుడు బొంగు మల్లేశం పేర్కొన్నారు. దోమ మండల కేంద్రంలో జేకేఆర్ఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదోతరగతిలో టాప్‌లో నిలిచిన 11 మంది విద్యార్థులకు రూ. 2,500ల చొప్పున చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ అనంతయ్య, ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ విజయ్‌కుమార్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

పంటలు ఎండుతున్నా పట్టించుకోరా?



ఎండుముఖం పట్టిన మొక్కజొన్న పంటను చూపిస్తున్న జలేంధర్‌రెడ్డి

ధారూరు: సాగుచేసిన జొన్నకు సకాలంలో నీరందక ఎండుముఖం పట్టిందని కేరెల్లి గ్రామానికి చెందిన జలేంధర్‌రెడ్డి సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త, రైతు ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం చర్చకు దారితీసింది. ఈ ప్రభుత్వంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాధపడుతున్నారన్నారు. ఐనప్పటికీ ఈ విషయాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆయన ప్రశ్నించారు. సాగుచేసిన జొన్న పంటకు నీరు పెడదామంటే కరెంట్ ఉండదని, ఉన్నా.. లోఓల్టేజీ సమస్య వల్ల మోటార్లు నడవక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మొక్కజొన్న పంటకు కంకులు వచ్చాయని, నీరు పెట్టకుంటే పాడయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంటలకు నీరందేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

భక్తిశ్రద్ధలతో మహా శివరాత్రి



తాండూరు రూరల్: భూకైలాస్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



కొడంగల్: అభిషేకం చేస్తున్న తిరుపతిరెడ్డి దంపతులు



పూడూరు: దామగుడంలో భక్తులకు పండ్లు పంపిణీ చేస్తున్న డీసీసీ కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి

మహ శివరాత్రి పర్వదినాన్ని బుధవారం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయమే తమ ఇండ్లను పరిశుభ్రం చేసుకున్నారు. అనంతరం స్నానాలు ఆచరించి ఉపవాస దీక్షలు చేపట్టి శివునికి ప్రత్యేక పూజలు, అర్చనలు అభిషేకాలు చేశారు. సమీపంలోని శివాలయాలను సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. వికారాబాద్‌కు సమీపంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం, పార్వతి పరమేశ్వరుల గుట్ట, మల్లికార్జున స్వామి ఆలయం, రాంమందిరం, అనంతగిరి గుట్టతో పాటు ఆయా వాడల్లో గ్రామాల్లోని దేవాలయాలు శివభక్తులతో కిటకిటలాడాయి.



పరిగి: పట్టణంలో ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే టీఆర్ఆర్



అనంతగిరి: బుగ్గలో శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు



కుల్కచర్ల: పాంబండపై స్వామివారి దర్శనానికి క్యూలైన్లో నిల్చున్న భక్తులు



యాలాల: జుంటుపల్లిలో శివపార్వతుల కల్యాణం



అనంతగిరి: శివలింగాన్ని మొక్కుతున్న భక్తులు



కొడంగల్: దర్శనం చేసుకుంటున్న నరేందర్‌రెడ్డి తదితరులు



తాండూరు పట్టణం శ్రీకోటేశ్వరాలయంలో



ధారూరు: ధారూరులోని కపిలేశ్వర స్వామికి జలాభిషేకం చేస్తున్న భక్తులు



బొంరాస్‌పేట: పరమేశ్వర ఆలయం వద్ద యువకులు



అనంతగిరి: బుగ్గలో స్వామి వారి సేవలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్



తాండూరు: ఆలయంలో భక్తుల పూజలు